తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
23 ఆగస్టు 2026
పేజీలు - 18

## నిందితుడి అరెస్టులో జాప్యంపై

# జేఏసీ ఆగ్రహం

- భూపాలపల్లిలో భారీ ధర్నా
- ఎస్పీ హామీ తర్వాత కూడా రోడ్డుపై బైఠాయింపు
- బాధిత జర్నలిస్టుకు న్యాయం జరుగాలని డిమాండ్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జర్నలిస్టు రవీందర్ పై దాడి జరిగి ఆరు రోజులు గడుస్తున్నా ప్రధాన నిందితుడు మధువంశీకృష్ణను అరెస్టు చేయకపోవడంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ భగ్గుమంది. నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించింది. జేఏసీ కన్వీనర్ రాదండి దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు రాష్ట్ర అధ్యక్షుడు విశాధారణ్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్న నాయకులు, బాధితుడు రవీందర్, కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రవీందర్ పై దాడి ఘటనలో హత్యాయత్నం, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదైనా నిందితుడిని ఎందుకు అరెస్టు చేయలేదని పోలీసులను నిలదీశారు. రాజకీయ, పోలీసుల అండతోనే అరెస్టు ఆలస్యం చేస్తున్నారంటూ జేఏసీ నేతలు ఆరోపించారు. బాధితుడికి న్యాయం చేయడంతోపాటు కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### 48 గంటల గడువు..

పోలీసుల హామీ మేరకు నిందితుడి అరెస్టుకు 48 గంటల గడువు మిగతా 12లో..



## ముధోల్‌లో రూ.16 కోట్ల సీఎంఆర్ స్కాం

- అదుపులోకి రైస్ మిల్ యజమాని

**ముధోల్, ఆగస్టు 22(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో భారీ సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రెండు సీజన్ల కు సంబంధించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించిన ఓ రైస్ మిల్ యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముధోల్ పట్టణంలోని ఓ రైస్ మిల్ కు 2023-24, 2024-25 సంవత్సరాల కు గాను ప్రభుత్వం కేటాయించిన సుమారు 3131 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లు యజమాని మిల్లింగ్ చేసినట్లు నమోదు చేసి, అందుకు సంబంధించిన బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా బహిరంగ మార్కెట్ లో విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని విలువ సుమారు రూ.16 కోట్ల 21 లక్షల 9 వేల 874 గా అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భారీ అవకతవకలను ఆలస్యంగా గుర్తించిన నిర్మల్ జిల్లా పౌరసరఫరాల శాఖ డీఎం శనివారం పూర్తి ఆధారాలతో ముధోల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడైన రైస్ మిల్ యజమాని సోమనాథ్ ను శనివారం అదుపులోకి మిగతా 12లో..





## రౌడీ షీటర్ల వ్యవహార శైలిపై

# నిఘా పెట్టాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత
- నెలవారి నేర సమీక్ష సమావేశం

**వరంగల్ బ్యూరో, ఆగస్టు 22 (జనం సాక్షి) :** పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల వ్యవహార శైలి పట్ల అధికారులు నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత,ఐపిఎస్ అధికారులను అదేశించారు. నెల వారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ అధికారి నిరంతరం శ్రమించాల్సి వుంటుందని,ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మిగతా 12లో..












# సిపిఐ అగ్రనాయకులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతి



**తొర్రూరు, ఆగస్టు 22, (జనం సాక్షి):**సిపిఐ అగ్ర నాయకులు,ఎర్రజెండా ముద్దు బిడ్డ, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు,ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బంధు మహేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమం నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం,సి.పి.ఐ.ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం,జీవితమంతా రైతులు,కూలీలు, కార్మికుల మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం అంకితమిచ్చారు అణగారిన వర్గ ప్రజల హక్కులకై నిరంతరం పోరాటాలు సాగించారు. పార్లమెంట్లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కోరికు తుది శ్వాస వరకు వారు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి ఎర్రజెండా పట్ల వారికి ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ, ధైర్యం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. వారి ఆలోచనలు, మార్గదర్శకత్వం ఎప్పటికీ ఉంటాయని, పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్రలు, అనేక ప్రజా సమస్యల పరిష్కారం తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప నేత అని, వారు లేని లోటు సిపిఐ కి,లౌకిక,ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటు అని నేటి విద్యార్థులు యువజనులు వారి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్,పేరబోయిన కిరణ్ కుమార్,పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, పేరబోయిన క్రాంతి, రసాల యాకయ్య, పనికిర కుమార్, బి. యాకయ్య, టిల్లు,నారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం

## దెబ్బేట అనిల్



**చిట్యాల, ఆగస్టు 22( జనం సాక్షి):**జర్నలిస్టు రవితేజ పై జరిగిన భౌతిక దాడిని మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్ అన్నారు. మండల కేంద్రంలోని శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, దాడి జరిగిన విషయానీ తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అదే రోజు చికిత్స పొందుతున్న రవితేజను కలిసి వారిని పరామర్శించారు. దాడికి పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోమని, కాంగ్రెస్ పార్టీ నుండి ఎలాంటి జోక్యం చేసుకోమని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పుడు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న అసత్యపు ఆరోపణలు, రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే రవితేజని అడ్డం పెట్టుకొని, వ్యక్తిగత విషయాలను దృష్టిలో పెట్టుకొని, ధర్నాలు చేయడం సిగ్గుచేటు, గత ప్రభుత్వ బిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, అక్రమ కేసులు పెట్టిన చరిత్ర వారిది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం కోసమే నిందలేస్తున్నారని అన్నారు. దాడిలో ఎలాంటి సంబంధం ఉన్న, అందులో పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించలన్నారు. ఈ దాడిని కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పింగళి జ్యోతి చిలుకల రాయకోమురు చిట్యాల టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచ్ లు కొడారి అశోక్ పర్లపెల్లి రవి మటికే సుజాత రవీందర్ వికలాంగుల మండల అధ్యక్షుడు పిట్టల సాంబయ్య,మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ సీనియర్ నాయకులు రంపిస రవీందర్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెగూరి సమ్మిరెడ్డి వార్డు సభ్యులు శనిగరపు మొగిలి అన్నం నరేందర్, నాయకులు దొంతి రాంరెడ్డి పర్లపెల్లి కుమార్ దబ్బేట రవి అరెపెల్లి నరసింహ రాములు క్యాతం మార్కండేయ గోపగాని కొమరయ్య బుర్ర మల్లేష్ కో మైసయ్య తుమ్మ రమేష్ గంపల మధుకర్ కాశెట్టి బిక్షపతి తాళ్ళ శంకర్ యూత్ నాయకులు అల్లం రాజు ఏకు కిషన్ సర్వ శరత్ గుండా దినేష్ అసంపెల్లి సదానందం దూడపాక సురేష్ జంగా శ్రీధర్ లటికే రాజు బుర్ర రాజకుమార్ బండారి నరేష్ చెన్నమల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్లలో వచ్చి పంట ధ్వంసం చేసి,దీక్షకుంటలో అటవీ అధికారుల దౌర్జన్యం

## పత్తి పంటను పెరికివేసి బీభత్సం,బాధిత గిరిజన రైతుల ఆందోళన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి మండలం దీక్షకుంటలో అటవీ అధికారుల బరితెగింపు బయటపడింది. ఎకరాకు రూ.25 వేల చొప్పున వసూలు చేసి పంటలు వేశాక, పత్తి పంటను పీకేసి దౌర్జన్యం చేశారంటూ బాధిత గిరిజన రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో వాతావరణం అనుకూలించక పోయినా అనేక వ్యయప్రయాసాలకోర్చి పత్తి పంట సాగు చేస్తే, పంట ఏపుగా పెరిగి ఆశించిన స్థాయికి చేరుకున్న తరుణంలో శనివారం ఉదయం సుమారు 20మంది ఫారెస్టు అధికారులు, సిబ్బంది ఒక్కసారిగా చేనులోకి చొరబడి విధ్వంసం చేశారని, ఎకరం స్థలం పైబడి పత్తిమొక్కలను పెరికివేశారని ఆందోళన చెందుతున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని సాక్ష్యంతో సహా చూపేందుకు ఫారెస్ట్ అధికారులు పీకేసిన పత్తి మొక్కలను చేతబట్టుకుని శనివారం జిల్లా కలెక్టరేట్ కు రావడంతో కలకలం రేగింది. దీక్షకుంటకు చెందిన అజ్మీర హరిలాల్, రాజు, అమర్ సింగ్, ప్రేమ్, హరి సింగ్, బూక్యా రాజు తదితరులు మాట్లాడుతూ.. సుమారు మూడు నెలల క్రితం ఫారెస్ట్ ఆఫీసర్లు తమ వద్ద ఎకరాకు రూ.25 వేల చొప్పున వసూలు చేసి డబ్బులు దండుకున్నారని చెప్పారు. అధికారులు ముడుపులు ముట్టజెప్పి, అప్పులు చేసి పత్తి సాగు చేస్తే, ఇప్పుడు అదే అధికారులు వచ్చి పంటను ధ్వంసం చేశారని కన్నీటిపర్యంతమయ్యారు. దీక్షకుంట శివారులో 2005-06 సంవత్సరం నుంచి ఐదారుగురం రైతులం కలిసి 20 ఎకరాల పోడు భూమిని సాగు చేసుకుంటున్నామని, 2009లో కేసులు పెట్టి జైలుకు పంపారని, 2016లో ట్రెంచ్ లు తవ్వి అడ్డుకున్నారని, అయినా బతుకుతెరువు లేక అదే భూమిని నమ్ముకున్నామని వాపోయారు. తమ 20 ఎకరాలపై కక్ష సాధిస్తూ, అటు డబ్బులు దండుకుంటూ, పంటలు ధ్వంసం చేస్తూ, కేసులు పెడుతూ తమ జీవితాలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. వసూళ్లపై విచారణ జరిపి, పంట నష్టానికి పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని, ఈ విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

# గ్రామాలలో లబ్దిదారులకు పంపిణీ

## కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### గ్రామ సర్పంచ్ ఎన్నం సునీత నరేష్



**మహా ముత్తారం ఆగస్టు 21 (జనం సాక్షి)** గ్రామాలలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నర్సింగాపూర్ మరియు నిమ్మగూడెం గ్రామాలలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు. శనివారం నరసింగాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నం సునీత, నరేష్ ఆధ్వర్యంలో గ్రామంలో కొత్తగా వచ్చిన రేషన్ కార్డులను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే నిమ్మగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు రేషన్ కార్డు లబ్ధిదారులు జిపిఓ రాజేష్, సతీష్, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, డీలర్ సీటు నాయక్, మాజీ ఎంపిటిసి పరుశురాం, బి ఎల్ ఎ జాడి సడవలి, యూత్ కమిటీ అధ్యక్షులు రఘుపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 22 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈవో బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శనివారంవెంకటేశ్వర స్వామి వారకళ్యాణము వేదమం త్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసము రెండవ శనివారం కావడంతో కళ్యాణం లో వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి తండోపతండాలుగా భక్తులుతరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మ కర్తల మండలి సభ్యులు గోలీ రాజశేఖర్, గణ గోని రమేష్ ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు బ్రాహ్మణప ల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగా చార్యులు, కృష్ణమాచార్యులు,ఆలయ సిబ్బం ది,అన్నప్రసాద దాతలు కుర్ర పాపాయ్య- వసంత , తరుణ్ , అమూల్య ,ఆశ్రిత,తంగళ్ల పల్లి రామస్వామి - లక్ష్మి పాల్గొన్నారు.

# సూరవరం ఆశయాలను కొనసాగిద్దాం - సిపిఐ



**బచ్చన్నపేట ఆగస్టు 22 ( జనం సాక్షి):** సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని బచ్చన్నపేట మండల సిపిఐ కార్యదర్శి బుట్టి రెడ్డి ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం పార్టీ తరఫున సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఫ్లోరైడ్ వాటర్ గురించి తాగునీటి సాగునీటి సమస్యలపై ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో ఉద్యమాలను కొనసాగించాలని నాటి నుండి నేటి వరకు ఆయన త్యాగాలను ప్రజలు కార్మికులు పార్టీ నాయకులు కార్యకర్తలు స్మరించుకుంటారని అన్నారు. మండల కార్మిక సంఘం నాయకులు శాంతయ్య ఏఐటీయుసి మండల నాయకులు టి రమేష్. దండుగుల ఐలయ్య. వ్యవసాయ కార్మిక శాఖ మండల బాధ్యులు బంటు పాండు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు మాట్లాడుతూ సూరవరం ఆశయాల కోసం అందరూ పాటు పాడాలని అన్నారు . పి బాలరాజు. మల్లం రమేష్. సుద్దాల యాదగిరి ఉన్నారు

# సివిల్ సర్వీసెస్ క్రీడలకు రిజిస్ట్రేషన్లు

## జిల్లా యువజన, క్రీడల అధికారి చిర్ర రఘు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2026-27 కు రాష్ట్ర జట్ల ఎంపిక కోసం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి చిర్ర రఘు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్, హాకీ, వాలీబాల్, కబడ్డీ, ఫుట్ బాల్ సహా 19 విభాగాల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల ఉద్యోగులు సెప్టెంబర్ 2 మధ్యాహ్నం 2 గంటల లోపు జిల్లా కార్యాలయ సముదాయంలోని యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9618011096 నంబర్ ను సంప్రదించాలన్నారు.

# గిరిజన విద్యాసంస్థల్లో హాజరుపై నిత్య పర్యవేక్షణ ఉండాలి

## ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురంలో ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ శనివారం పర్యటించి గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ పనులపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల రోజువారీ హాజరును సమీక్షించిన పీఓ, హాజరు శాతాన్ని రోజువారీగా పర్యవేక్షించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీటీడీఓ)ని ఆదేశించారు. విద్యార్థులకు బ్యాంకు, పోస్టాఫీసుల ద్వారా వ్యక్తిగత ఖాతాల తెరవడం, తహశీల్దార్ల ద్వారా ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీ స్థితిని ఆరా తీశారు. ఖాతాలు, ధృవపత్రాల జారీలో ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలని, అర్హులైన విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్ షిప్ ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫాం వస్త్రాల సరఫరా, స్వయం సహాయక బృందాల ద్వారా వస్త్రాలు కుట్టించే ఏర్పాట్లను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులకు వస్త్రాలను అందజేసి కుట్టుపని ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, మందులతో కూడిన ఏఎన్ఎం ల లభ్యత, సంస్థల ప్రాంగణాల పరిశుభ్రతపై ఆరా తీసి పారిశుధ్యంపై కఠినమైన పర్యవేక్షణ ఉండాలని, విద్యార్థులకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం అందించాలని స్పష్టం చేశారు. జిల్లాలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ పనులు, మరమ్మతు పనుల స్థితిపై సమీక్షించి, పనుల కేటాయింపును వేగవంతం చేసేందుకు కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలని డీఈఈ, ఏఈలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి. నాగసాగర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరీష్, అసిస్టెంట్ గిరిజన అభివృద్ధి అధికారి శివకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

### అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం

### గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక

### అర్హులైన ఎందరో పేదలు ఇబ్బందులు పడ్డారు - ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఆగస్టు22, (జనం సాక్షి ):**శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు పరకాల టౌన్, పరకాల, నడికుడా, ఆత్మకూర్, దామెర మండలాల పరిధిలోని పేద కుటుంబాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.పరకాల నియోజకవర్గంలో ఓటరు మహాశయుల వల్ల ఇంత మంచి అవకాశంలో పాల్గొనే అవకాశం దక్కిందని.తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ప్రజలకే అని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం దాదాపు 88,384 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రతి నెల 1832.06 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. నూతన రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా 18,365 మంది చేరారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం అని,గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక అర్హులైన ఎందరో పేదలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

## వీఎస్ఆర్ నగర్ సర్పంచ్ రేణుక కమలాకర్



**బచ్చన్నపేట ఆగస్టు 22 ( జనం సాక్షి):** గత మూడు సంవత్సరాలుగా ప్రజా పాలన రథసారథి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందని బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ గ్రామ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ అన్నారు. శనివారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటోందని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సేవలు సులభంగా, పారదర్శకంగా అందే అవకాశం ఉందన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.కార్యక్రమంలో జీపీవో కమలకర్, ఉపసర్పంచ్ వెంకట్రాం. సంతోష,వార్డు సభ్యులు చింతల శ్రీనివాస్, బొడ్డు యాదగిరి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గొడుగు కనకరావు,ప్రధాన కార్యదర్శి సనాది రామచంద్రం గ్రామపంచాయతీ సిబ్బంది, రేషన్ డీలర్, రేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన మాజీ ఎంపీపీ జక్క అశోక్



**చెన్నారావుపేట, ఆగస్టు 22( జనం సాక్షి):** మృతురాలి కుటుంబాన్ని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. మండలంలోని జల్లి గ్రామపంచాయతీలో ఉద్యోగిగా పనిచేస్తున్న సౌరపు తిరుపతి తల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న ఆయన ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉప సర్పంచ్ మెరుగు బాబు, వార్డు సభ్యులు చెట్టిపోయిన రఘు, అంబాల భిక్షపతి, చెన్నారావుపేట సొసైటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, గంధం భాస్కర్, మెరుగు సంపత్, కొర్ర మోహన్, మహమ్మద్ నిజాం, సంగెం రమేష్, పోలిశెట్టి చిట్టి బాబు, చాగంటి రాజు, అంబాల ప్రవీణ్, చీకటి నందు, కాసాని అశోక్, కొర్ర మోహన్, సదానందం, వినయ్, అమరేష్, గ్రామపంచాయతీ కారోబార్ రాజేందర్, సిబ్బంది కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జానపద దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, తెలంగాణ ఉద్యమ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న రేగొండలో నిర్వహించనున్న ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల పోస్టర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం ఆవిష్కరించారు. భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జానపద కళారూపాలను పరిరక్షించేందుకే ఈ వేడుకలని, కళాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పున్నం రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ్ర కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు మోతె రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కనుకుంట్ల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పూర్తయినా నిర్మాణం నామమాత్రమే

## కడవెండిలో బీఆర్ఎస్ ఆందోళన



**దేవరుప్పుల ఆగస్టు 22(జనం సాక్షి)**దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమైందని బీఆర్ఎస్ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. రూ.20 లక్షల సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి 2025 ఆగస్టు 22న శంకుస్థాపన చేశారు. ఏడాది పూర్తయినా నిర్మాణం బేస్మెంట్ స్థాయిని దాటలేదని నాయకులు ఆరోపించారు. శిలాఫలకానికి పూల బొకే అందించి 'నిర్మాణానికి ఏడాది పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు అంటూ నిరసన తెలిపారు. వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ భాషిపాక రాములు ఉపసర్పంచ్ నక్క రేణుక, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ సుడిగాలి హనుమంతు నక్క రమేష్, రత్నాకర్ రెడ్డి, సాయిలు అజయ్ ప్రభాకర్ సతీష్ బాల నర్సయ్య గట్టయ్య నాగేష్ ఆంజనేయులు మహేష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులపై దాడులను అరికట్టాలి

## మా కులం మా హక్కు మావృత్తి

### వృత్తి హక్కులను కాపాడేలా జీవో విడుదల చేయాలని డిమాండ్



**మల్హర్, ఆగస్టు 22(జనంసాక్షి):**మా కులం, మా వృత్తి, మా హక్కు... వేరే కులస్థులు మా వృత్తిని చేపట్టకుండా ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి అని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో నాయి బ్రాహ్మణులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తిని వేరే కులస్థులు చేయకుండా చట్టపరమైన రక్షణ కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే రక్షణ జీవో జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లాలో నాయి బ్రాహ్మణులకు అధునాతన బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ ఇప్పించి, ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయాలని కోరారు. గత ముఖ్యమంత్రి పదేళ్ల పరిపాలనలో నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శిస్తూ, ప్రస్తుత ముఖ్యమంత్రి నాయి బ్రాహ్మణుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకుని ఆ హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి, నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలని విజయగిరి సమ్మయ్య కోరారు.

# విద్యాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** విద్యాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు విద్యార్థులకు స్వయంగా బ్యాగులు, పుస్తకాలు, బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేందుకు బ్యాగులు, పుస్తకాలు, బూట్లు వంటి అవసరమైన వస్తువులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత అభివృద్ధి చేసి ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు కూడా బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడవెండిలో అక్రమ ఇసుకకు అడ్డుకట్ట



**దేవరుప్పుల ఆగస్టు 22 (జనం సాక్షి)**దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామ సభలో కీలక తీర్మానం చేశారు. గ్రామ పరిధిలోని ఇసుకను గ్రామ అవసరాలకే వినియోగించాలని, ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయించారు. గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజల సమక్షంలో సర్పంచ్ బాషిపాక రాములు ఈ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్క రేణుక పాలకవర్గ సభ్యులు మార్నాని శీను తాటిపల్లి మహేష్ పంచం సోమయ్య పెద్ది వెంకన్న సుడిగాలి హనుమంతు నక్క రమేష్ సోమనర్సయ్య రత్నాకర్ రెడ్డి భాషిపాక సాయిలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బోడ మాణిక్యం తండాలో దోమల మందు ఫాగింగ్



**చెన్నారావుపేట, ఆగస్టు 22 (జనంసాక్షి):** మండలంలోని బోడ మాణి క్యం తండా గ్రామం లో గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్, ఉప సర్పంచ్ సునీత వీరన్న లు దోమల మందును ఫాగింగ్ చేయించారు. శుక్రవారం రాత్రి గ్రామపంచాయతీ సిబ్బందితో ఆటో ట్రాలీ వాహనం పై దోమలమందును మిషన్ తో గ్రామంలోని వీధులలో ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, సిబ్బంది నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు భరోసా



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 22 ( జనం సాక్షి ) :**గతంలో ఉన్న సాధారణ కాగితం స్థానంలో పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా, క్యూ ఆర్ కోడ్, హాలో గ్రామ్ వంటి హై సెక్యూరిటీ ఫీచర్లతో కూడిన అంతర్జాతీయ స్థాయి స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తున్నదని సర్పంచ్ మారపాక సుజన శ్రీనివాస్, గ్రామ పంచాయతీ అధికారి (జిపిఓ) ఉపేంద్ర అన్నా రు. మండలంలోని తాటికొండ గ్రామ పంచా యతీ కార్యాలయంలో సర్పంచ్ మారపాక సుజన శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండవ రోజు గ్రామ పంచాయతీ అధికారి (జిపిఓ) ఉపేంద్ర రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ప్రభు త్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా డిజైన్ చేసిన అత్యాధునిక డిజిటల్ స్మార్ట్ రేషన్ (ఆహార భద్రత కార్డు) కార్డులు అందజేస్తున్నట్లు తెలి పారు. ఈ హైటెక్ కార్డుల ద్వారా రేషన్ పంపి ణీ వ్యవస్థలో అవినీతికి తావు లేకుండా పార దర్శకత పెరుగుతుందని, అర్హులకు సకాలం లో సరుకులు అందుతాయని అన్నారు. ఈ అవకాశాన్ని రేషన్ కార్డు లబ్ధిదారుల సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిపిఓ ఉపేంద్ర, పంచాయతీ కార్యద ర్శి రాజేందర్,కారాబార్ సలీం,రికార్డు అసిస్టెం ట్ పోకల నరేష్, వీఆర్ఏ చొక్కం కనకయ్య, రేషన్ డీలర్లు ప్రతాపగిరి శశికళ కొమురయ్య, నలిమెల ఎల్లయ్య, మతిన్, జిపి సిబ్బంది అరాఫత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కొత్త కమిటీ కృషి



**డోర్నకల్ : ఆగస్టు 22, ( జనం సాక్షి ):**మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ సేవా సంఘం--డోర్నకల్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. శనివారం డోర్నకల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకుల సమక్షంలో నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా డోర్నకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్ బాబు, న్యాయ సలహాదారు కొప్పుల శంకర్ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి సీతారాములు హాజరయ్యారు.నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా జిల్లా విలియం జాన్సన్, అధ్యక్షుడిగా ఏపూరి రమణ, ప్రధాన కార్యదర్శిగా బి.ఆర్. వీరస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాతంగి అనిల్ కుమార్ ఎంపికయ్యారు. ముఖ్య సలహాదారులుగా కొండేటి హరినాథ్ బాబు, గార రమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా పేరాల నరసయ్య, కార్యదర్శిగా గాజుల వేణు బాధ్యతలు చేపట్టారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని సభ్యులు నిర్ణయించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి బాబు ఆశయాలే స్ఫూర్తి.. సేవా కార్యక్రమాలే వారసత్వం



**డోర్నకల్ ఆగస్టు 22 (జనం సాక్షి)**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రజల మధ్య జీవిస్తూ..నిరుపేదల సంక్షేమం కోసం తనవంతు సేవలు అందించిన దివంగత తాళ్లూరి బాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ కుటుంబం లక్ష్యమని ఆయన కుమారుడు తాళ్లూరి గంగాధర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామ శివారులోని తాళ్లూరి బాబు శృతి వనంలో ఆయన ఆరో వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాళ్లూరి బాబు అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో శృతి వనానికి తరలివచ్చారు. తాళ్లూరి బాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని, ప్రజల పట్ల ఆయన చూపిన సేవా దృక్పథాన్ని పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వ్యక్తి భౌతికంగా దూరమైనా.. ప్రజల కోసం చేసిన సేవలు, మంచి పనులు ఆయనను ఎప్పటికీ ప్రజల మనసుల్లో నిలిపి ఉంచుతాయని పేర్కొన్నారు.తండ్రి ఆశయాల బాటలో పయనంతాళ్లూరి బాబు కుమారుడు తాళ్లూరి గంగాధర్ మాట్లాడుతూ.. తన తండ్రి జీవితం కేవలం కుటుంబానికే పరిమితం కాలేదని, సమాజంలోని పేదలు, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలనే సేవా భావంతో ఆయన పనిచేశారని తెలిపారు. తండ్రి నుంచి తనకు అందిన గొప్ప వారసత్వం ఆస్తులు కాదని.. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన, అవసరంలో ఉన్నవారికి తోడుగా నిలవాలనే మానవత్వమని అన్నారు.తండ్రి ఆశయాలు, సేవా స్ఫూర్తి నిరంతరం కొనసాగాలనే ఉద్దేశంతోనే తాళ్లూరి బాబు ట్రస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ లోగోను ఆవిష్కరించారు. భవిష్యత్‌లో ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు పార్టీలకతీతంగా, కులమత భేదాలు లేకుండా తమవంతు సహాయం అందించేందుకు కృషి చేస్తామని గంగాధర్ స్పష్టం చేశారు.తాళ్లూరి బాబును ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని గంగాధర్ పేర్కొన్నారు. తండ్రి పేరును ఒక జ్ఞాపకంగా మాత్రమే కాకుండా.. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రతీకగా నిలపాలన్నదే తమ కుటుంబ సంకల్పమని తెలిపారు.పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం, విద్య, వైద్యం తదితర రంగాల్లో సాధ్యమైన మేరకు అండగా నిలిచేందుకు ట్రస్టు ద్వారా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి చిన్న సహాయం కూడా వారి జీవితాల్లో పెద్ద మార్పును తీసుకురాగలదని, అందుకే నిరుపేదలకు అండగా నిలవడాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు.

# బాలల సంరక్షణ కోసం కృషి చేయాలి

## జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి




**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)** :బాలల రక్షణ, సంరక్షణ కోసం కృషి చేయాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి తనిఖీ చేశారు. జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి కరుణాపురం లోని కరుణాలయం బాయ్స్ అండ్ గర్ల్స్, ఫాతిమానగర్ లో డివైన్ మెర్సీ, రెవెన్యూ కాలనీ లోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, సుబేదారి లోని ప్రభుత్వ బాలికా సదనం, అసుంత ఆశా నిలయం, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ రోడ్ స్పందన మానసిక దివ్యాంగుల కేంద్రం, వడ్డేపల్లి లోని బోగవెల్లి రాజేశ్వర్ రావు మెమోరియల్ ట్రస్ట్ కేంద్రాలను తనిఖీ చేసారు, ఈ సందర్బంగా ఇన్చార్జి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను కలిగి ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత, కిచెన్, స్టోర్ , విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఈ సందర్భంగా తనిఖీ చేసిన కేంద్రాలలో డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం.విశ్వజ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి బాలల సంరక్షణ కేంద్రాలను కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేస్తామని, నెలకో సారి, సంబంధిత శాఖ అధికారులు మరియు ఐసీడీఎస్ సిడిపివో సూపర్వైజర్ ఆధ్వర్యంలో వార వారం తనిఖీ చేస్తామని ఇందులో భాగంగా కనీస ప్రమాణాలను పాటించేలా తగు సూచనలు, జాగ్రత్తలు తెలియచేసి తదనుగుణంగా నడుచుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కజాంపురం దామోదర్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా తనిఖీ బృందం సభ్యులు ఎర్ర శ్రీకాంత్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలంటూ ఎస్పీ పిలుపు




**గూడూరు,ఆగస్టు22(జనంసాక్షి):**యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మానుకోట జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ పిలుపునిచ్చారు.శనివారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో మన ఊరు - మన బాధ్యత 'టూకె రన్ -- ఫర్ డ్రగ్స్ ఫ్రీ సొసైటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమం మహేశ్వర గార్డెన్ నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పాఠశాలలు,కళాశాలలకు చెందిన 1,000 మందికి పైగా విద్యార్థులు,యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్ జెండా ఊపి టూకె రన్ను ప్రారంభించారు.ఈసందర్భంగా విద్యార్థులు, యువతను ఉద్దేశించి ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ ఎంతో విలువైనదని,యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడాలని సూచించారు. డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాంతం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని ఎస్పీ తెలిపారు.ఇందులో భాగంగా గంజాయి టెస్టింగ్ కిట్ పనితీరును విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగంపై అనుమానం ఉన్న సందర్భాల్లో పరీక్షల ద్వారా గుర్తించే విధానం గురించి అవగాహన కల్పించారు.డ్రగ్స్ను విక్రయించడం,సరఫరా చేయడం,రవాణా చేయడం లేదా వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో చిక్కుకోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు,విదేశీ ప్రయాణాల అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.మైనర్లకు సిగరెట్లు,గుట్కా,పాన్ మసాలా తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించే దుకాణదారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. కిరాణా,పాన్ షాపుల వద్ద మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, రవాణా,విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారికి రూ.5,000 వరకు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.గంజాయి, డ్రగ్స్కు సంబంధించిన సమాచారం కోసం యాంటీ-డ్రగ్ హెల్ప్లైన్ నంబర్ 87126 56999కు సంప్రదించాలని కోరారు.ముగింపు కార్యక్రమంలో ఎస్పీ డా.శబరీష్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు,పోలీస్ అధికారులు,వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,యువతతో కలిసి డ్రగ్స్కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి

## బీసీ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు రెడ్డబోయిన హరికుమార్ ముదిరాజ్



**బచ్చన్నపేట ఆగస్టు 22 ( జనం సాక్షి):** ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రధాన హామీ అయిన బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్పు అంశాన్ని ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందో స్పష్టత ఇవ్వాలని బీసీ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు రెడ్డబోయిన హరికుమార్ ముదిరాజ్ అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లోనే ముదిరాజులను బీసీ-ఏలోకి మార్చే అంశాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నప్పటికీ, ఇప్పటికీ ఆ హామీ పూర్తిస్థాయిలో అమలుకాకపోవడం ముదిరాజు సమాజంలో ఆందోళనకు కారణమవుతోందన్నారు. బీసీ-ఏలోకి చేర్చే ప్రక్రియపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? ఎప్పుడు పూర్తి చేస్తుంది?ముదిరాజులు తెలంగాణలో పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీని అమలు చేయడం ద్వారా ముదిరాజులకు సామాజిక న్యాయం కల్పించాలని కోరారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీకి, ముదిరాజు సమాజానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి మార్పు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రధానికానికి అవగాహన కల్పించాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు



**ఆగస్టు22: (జనం సాక్షి)-గోవిందరావుపేట** :సీజనల్ వ్యాధులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది గ్రామీణ ప్రజానీకానికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్య. ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హెల్త్ సబ్ సెంటర్ ను గోపాలరావు పరిశీలించారు. సబ్ సెంటర్ పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచ్ ను కలిసి సీజనల్ వ్యాధులను అరికట్టడంలో డ్రై డే కార్యక్రమాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో గ్రామపంచాయతీ సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదే విధంగా సబ్ సెంటర్ పరిధిలోని సిబ్బంది తప్పనిసరిగా హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని గ్రామంలో ని సీజనల్ వ్యాధుల, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించాలని తెలిపారు.

# అనారోగ్య బాధితురాలికి రూ.3.50 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రానికి చెందిన దానం మేఘన అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం రూ.3.50 లక్షల ఎల్ఓసీని అందజేశారు. భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీలో కవర్ కాని వ్యాధుల చికిత్సకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఓసీ ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తుందని, అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహాయం అందినందుకు బాధిత కుటుంబం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం



**బచ్చన్నపేట ఆగస్టు 22 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలో మాజీ వార్డు మెంబర్ గా సేవలందించిన కోడూరి రామలక్ష్మి గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, విశ్వకర్మ సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రామలక్ష్మి మృతి విషయం తెలుసుకున్న విశ్వకర్మ సంఘం నాయకులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి అండగా ఉంటామని మనో ధైర్యం నింపారు. బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, ప్రధాన కార్యదర్శి కోడూరి వెంకటేష్, గౌరవాధ్యక్షులు సిద్ధులు, వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, రాములు, మహంకాళి, వెంకటేశ్వర్లు, ఉపేందర్, రాజశేఖర్, హనుమంతు, విజయ్కుమార్, రాములు, వేములవాడ బాలరాజు తదితరులు రామలక్ష్మికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, వార్డు పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసిన ఆమె సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. విశ్వకర్మ సంఘం నాయకులు, సభ్యులు, మండల పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు

## పలిమల మండలంలో పర్యవేక్షణ లోపించిందా పాఠశాలల చెంతనే విచ్చలవిడిగా బెల్టు షాపులా




(పలిమెల ఆగస్టు 22జనం సాక్షి ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు విస్తరిస్తున్నా అధికారుల నిర్లక్ష్యం వెనుక మతలబు ఏంటి? బడికి కూతవేటు దూరంలోనే మద్యం విక్రయాలు జరుగుతున్నా పర్యవేక్షించాల్సిన శాఖలు ఏం చేస్తున్నట్టు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మద్దతు, ఎక్సైజ్ శాఖ అండదండలతోనే ఈ దందా సాగుతోందన్న గ్రామస్తుల ఆరోపణల్లో నిజం లేదా ఏటా ఒక్కో బెల్టు షాపు యాజమాన్యం నుంచి రూ. 20,000 వరకు ముడుపులు అందుతున్నాయన్న ఊహాగానాలకు అధికారులు ఇచ్చే సమాధానం ఏమిటి అనుమతులు లేని వ్యాపారాలు యథేచ్ఛగా సాగుతున్నా సీజ్ చేయకపోవడం లంచాల ఆరోపణలకు బలాన్ని ఇవ్వడం లేదా? గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నా, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నా సంబంధిత యంత్రాంగం మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటి ఈ అక్రమ నిర్వాహకులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకుంటారా లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తారా

## వికలాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): వికలాంగుల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.గణపురం మండలం నగరంపల్లికి చెందిన వికలాంగుడు విజయ్ భాస్కర్ కు ప్రభుత్వ సబ్సిడీ పథకం కింద జిల్లా సంక్షేమ శాఖ మంజూరు చేసిన రూ.2.70 లక్షల విలువ గల ఆటోను శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వికలాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ ఆటో ద్వారా లబ్ధిదారుడు స్వయం ఉపాధి పొంది కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకుంటారని అన్నారు. అర్హులంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటో మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యేకు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా వైద్య అధికారి రవి రాథోడ్

తొర్రూరు, ఆగస్టు 22(జనం సాక్షి):విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మహబూబాబాద్ జిల్లా వైద్య అధికారి రవి రాథోడ్ అన్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో కళాశాల ప్రిన్సిపల్




హరికృష్ణవైస్ ప్రిన్సిపల్ శారద, గిరిజన నాయకులు జాటోతు స్వామి నాయక్,ఫంక్షన్ హాల్ చైర్మన్ జి. చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు పబ్బాల రాము,శ్రీలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీప్రాంతంలో సీడ్ బాల్స్ విత్తనాలను చల్లిన పాఠశాల విద్యార్థులు

మహదేవపూర్ ఆగస్టు 22 (జనంసాక్షి) జిల్లా పరిషత్ మహదేవపూర్ బాలుర పాఠశాల ఎన్జిసి ఇన్చార్జి ఉపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మహదేవపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి సహకారముతో మహదేవపూర్ అటవీ ప్రాంతంలో పాఠశాల విద్యార్థులు గత ఏప్రిల్ లో తయారుచేసిన సీడ్ బాల్స్ (విత్తన బంతులు) అటవిలో చల్లడం జరిగిందని ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎన్జిసి ఇన్చార్జి ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. అటవీశాఖ అధికారులు అటవీప్రాంతంలో వృక్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించడం ద్వారా వారి సహాయముతో విద్యార్థులు దాదాపు 1500 పైచిలుకు సీడ్స్ బాల్స్ విత్తనాలు చింత, సీతాఫలం, రేగు, తునికి, మొదలగు చెట్ల విత్తనాలు చల్లడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యత దాని విద్యార్థులు పర్యావరణ స్పృహ కలిగించే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సైన్స్ టీచర్ వి ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఫారెస్ట్ అధికారి రవి మాట్లాడుతూ. అడవుల ప్రాముఖ్యత




గురించి ఒక్కొక్క వృక్షం మెడిసినల్ వాల్యూస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలుర సీనియర్ ఉపాధ్యాయులు బి రాజు రెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ శ్రీనివాస్ .ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్, మహారాష్ట్ర సిరివంచ నుండి వచ్చిన సివి రామన్ డిగ్రీ కాలేజ్ నుండి బొటానికల్ టూర్ వచ్చిన విద్యార్థులు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్స్ దే తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

# పరకాల అడ్డా కాంగ్రెస్ జెండా

### అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం

ఆత్మకూర్, ఆగస్టు 22 (జనం సాక్షి)శనివారం గాంధీభవన్ నుంచి పిసిసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ప్రజలకే అని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం దాదాపు 88,384 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రతి నెల 1832.06 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. నూతన రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా 18,365 మంది చేరారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం అని,గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక అర్హులైన ఎందరో పేదలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల గృహ జ్యోతి కింద పంపిణీ చేస్తున్నాము.500 గ్యాస్ పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఉచిత ప్రయాణం త్వరలో



కుట్టుమిషన్ల పంపిణీ బి ఆర్ఎస్ నాయకులు ఎన్ని ఊసరవెల్లి రాజకీయం చేసిన ఎగిరేది పరకాల గడ్డమీద రేవూరి జెండా 10 సంవత్సరాల ప్రభుత్వంలో ఒక రేషన్ కార్డు ఇయ్యకుండా ఏ మొఖం పెట్టుకొని ఓటర్ల దగ్గరికి పోయి ఓట్ల అడుగుతారు నేను ప్రశ్నిస్తున్న? ఇప్పటికైనా కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆలోచించి విమర్శలు మానుకొని ప్రజల గురించి ఆలోచించాలని పత్రికాముఖంగా నేను తెలియజేస్తున్నా.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్

వరంగల్ బ్యూరో, ఆగస్టు 22(వరంగల్ బ్యూరో): జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను పరిశీలించేందుకు వచ్చిన భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటరు సర్వే ప్రక్రియను, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు.ఓటర్ల వివరాల సేకరణ, ధ్రువీకరణ తదితర అంశాలపై బి.ఎల్.ఓ లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్లు పాల్గొని జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు చెందిన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమగ్ర ఓటరు సర్వే నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో బీఎల్ఓలను నియమించి ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలో నో మ్యాపింగ్ అనామలీస్ లో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసేందుకు అదనపు ఏఈఆర్ఓలను నియమించేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.ఓటర్లకు జారీ చేసిన నోటీసులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాలని సూచించారు.సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను



నిబంధనల మేరకు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల వివరాల పరిశీలన, ధ్రువీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించినా ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే జరిగిన తీరును పిపిటి ద్వారా భారత ఎన్నికల కమిషనర్ చైర్మెన్ నవీన్ కుమార్ గారికి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తూర్పు నియోజక వర్గ ఇ ఆర్ ఓ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, నర్సంపేట ఆర్డీవో మరియు ఇ ఆర్ ఓ ఆర్డీవో ఉమారాణి, వర్ధన్నపేట ఇ ఆర్ ఓ మరియు వరంగల్ ఆర్డీవో సుమ, డి ఆర్వో విజయ లక్ష్మి, 13 మండలాల ఏ ఇ ఆర్ ఓ లు మరియు తహసీల్దార్లు , ఎలక్షన్ సూపరింటెండెంట్ రజిని తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట కండక్టర్ల ఆందోళన

హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి) :వరంగల్ రీజియన్ ఆర్టీసీలో గత ఏడాది కాలంగా విధులు నిర్వహిస్తున్న సుమారు 90 మంది ఆర్టీసీ కండక్టర్లు కాంట్రాక్ట్ ఉద్యోగులను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా రాత్రికి రాత్రే విధుల నుంచి తొలగించారని ఆరోపిస్తూ ఉద్యోగులు శనివారం హనుమకొండలోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.గత సంవత్సరం కాలంగా తమతో విధులు చేయించుకుని, ఇప్పుడు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీకి సంబంధించిన పలు కీలక కార్యక్రమాల్లో, ముఖ్యంగా మేడారం మహాజాతరను విజయవంతం చేయడంలో తమ పాత్ర ఎంతో కీలకంగా ఉందని వారు తెలిపారు.తమ సేవలను వినియోగించుకున్న తర్వాత అకస్మాత్తుగా ఉద్యోగాల నుంచి తొలగించడంతో తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమను తిరిగి విధుల్లోకి



తీసుకోవాలని, తమ కుటుంబాలను రోడ్డున పడకుండా ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు

# ఉచిత కంటి ఆపరేషన్లతో పేదల జీవితాల్లో కొత్త వెలుగు

నల్లబెల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి): పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జనతా ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరోసారి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. నల్లబెల్లి మండల ప్రజల కోసం జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర ఐ ఫౌండేషన్ ఇండియా, శ్రీ కాంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో వందలాది మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యుల పరీక్షల అనంతరం 31 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. దీంతో వారిని ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి, అత్యాధునిక వైద్య విధానంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్లు విజయవంతంగా పూర్తవడంతో తిరిగి కంటి చూపు పొందిన 31 మంది లబ్ధిదారులు ఆరోగ్యంగా శనివారం నల్లబెల్లికి చేరుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా దృష్టి లోపంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స చేయించుకోలేక ఇళ్లకే పరిమితమైన తమకు తిరిగి చూపు రావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా



ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడమే తమ లక్ష్యమన్నారు. 31 మంది జీవితాల్లో తిరిగి వెలుగులు నింపడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులోనూ నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు."ప్రజా సేవే మా లక్ష్యం.. ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత" అనే నినాదంతో జనతా ట్రస్ట్ ముందుకు సాగుతోందని అతను అన్నారు.

# ప్రజలందరూ పోరాటాల్లోకి రావాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీనివాస్

**గూడూరు,ఆగస్టు22(జనంసాక్షి):**నివాస ప్రాంతాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గూడూరు మండలం మచ్చర్ల గ్రామ ఆవాస ప్రాంతాలను వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లు, డ్రైనేజీలు, చెరువుకుంటలను, మరమ్మతు సాగునీరు, త్రాగునీరు,పల్లె దావఖానలో మరుగుదొడ్లు,పాఠశాలల లో కనీస సౌకర్యాలు లేవని, సమస్యలను సర్వే బృందానికి ప్రజలు వివరించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలందరూ పోరాటాల్లోకి రావాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా మారుతున్నారని వారు విమర్శించారు. గ్రామంలో ఇండ్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని,గ్రామంలో ఉన్న చెరువు కుంటలకు మరమ్మత్తులు చేసి,కాల్వల ద్వారా వరి పొలాలకు సాగును



అందించాలని అధికారులను కోరారు. ఆరు ఆవాస ప్రాంతాలు ఉన్న మచ్చర్ల పల్లె దావఖానాకు ప్రత్యేక డాక్టర్ ను మరియు సిబ్బందిని నియమించాలని అన్నారు. ఆవాస ప్రాంతాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలను ప్రభుత్వం తక్షణ పరిష్కరించాలని, లేనియెడల ప్రజలను సమీకరించి దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుత మని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నక్క సైదులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అడ్డురి చారి, సిఐటియు నాయకులు ఈరెల్లి మల్లేశం,పగిడిపాల తిరుపతమ్మ,నాయకులు మనం మల్లేష్,వీరన్న, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాఠశాల పనులు వేగవంతం చేయాలి

## నాణ్యత విషయంలో రాజీ పడొద్దు కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల సముదాయ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని గణపురం మండలం మైలారం గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రాంగణంలో జరుగుతున్న ఫుటింగ్ లెవెల్, బేస్ కాంక్రీట్ పనుల పురోగతిని పరిశీలించారు. నాలుగు అకాడమిక్ బ్లాకులు, సీనియర్, జూనియర్ డార్మిటరీలు, కిచెన్, డైనింగ్ హాళ్లు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ల నిర్మాణ ప్రణాళికను పరిశీలించిన కలెక్టర్, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారు. కాంక్రీట్ గోడల నిర్మాణంలో షియర్ వాల్ టెక్నాలజీని వినియోగించి నాణ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ ప్రాంతంలో చెట్లను తొలగించవద్దని, తప్పనిసరి అయితే అటవీ శాఖ అనుమతులు



పొందిన తర్వాతే తొలగించాలని సూచించారు. ఈ పాఠశాలలో 2,640 మంది విద్యార్థులు, 300 మంది సిబ్బందికి వసతి కల్పించాల్సి ఉందని, అందుకు అవసరమైన 6 లక్షల లీటర్ల సామర్థ్యం గల అండర్ గ్రౌండ్ ట్యాంక్, 2 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణంతో పాటు మౌలిక వసతులు అందేలా పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిజిఈడబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, తహసీల్దార్ రాజేశ్వర రావు, ఏఈ జీవన్, సర్పంచ్ సమ్మయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చైర్మన్ పోగుల సారంగపాణి

**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 22 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ లో జక్కుల పద్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షు డు పోగుల సారంగపాణి శనివారం మృతు రాలి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. పోగుల సారంగపాణితో పాటు మాజీ మార్కెట్ డైరెక్ట ర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చేపూరి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుగాల రాజేశ్వర్ రెడ్డి,గాండ్ల శ్రీను,అంగడి సమ్మయ్య, ఇతర పార్టీ శ్రేణులు, గమస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి చేయూత

## ఉద్యమనేత బానోత్ రామన్న నాయక్



**గూడూరు,ఆగస్టు22(జనంసాక్షి):** ఇటీవల మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన ధరావత్ దేవేందర్ తల్లి సుగుణమ్మ (63) అనారోగ్యంతో మృతి చెందగా,శనివారం వారి కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుడు, ఎన్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఆపద సమయంలో ప్రతి కుటుంబానికి అండగా నిలబడతానని భరోసా కల్పించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ధరావత్ శ్రీనివాస్,ధరావత్ రాజా, వాంకుడోత్ సురేష్, వాంకుడోత్ జెత్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రాములు అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసిన మంత్రి సీతక్క



**కొత్తగూడ ఆగస్టు 22 జనంసాక్షి :**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రాములు గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. రాములు మరణవార్త తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వెంటనే ఓటాయి గ్రామానికి చేరుకున్నారు. మంత్రి సీతక్క సర్పంచ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల ఊరేగింపులో పాల్గొని, స్వయంగా పాడె మోసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. హోదాను పక్కనపెట్టి సాధారణ వ్యక్తిలా పాడె మోసిన మంత్రిని చూసి స్థానికులు, గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు. సర్పంచ్ గట్టి రాములు నిత్యం ప్రజల్లో ఉంటూ, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారు. ఆయన మరణం ఓటాయి గ్రామానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. రాములు కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రూప్ సింగ్, వజ్జ సారయ్య చల్ల నారాయణరెడ్డి సుంకరబోయిన మొగిలి, రాజేశ్వర్,ప్రశాంత్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న మిరప నారుకు కూలీలతో నీటి తడులు



**దేవరుప్పుల ఆగస్టు 22 (జనం సాక్షి)**వర్షాభావంతో మిరప నారు ఎండిపోతుండటంతో రైతులు పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన రైతు ఎండి యాకూబ్ కూలీలతో నీటిని తరలిస్తూ మిరప నారుకు తడులు అందిస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో నీటి వనరులు తగ్గిపోవడంతో మిరప నారు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో పంటను కాపాడుకునేందుకు కూలీల సాయంతో నీటిని తరలిస్తూ రైతు శ్రమిస్తున్నారు. సాగునీటి కొరతతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవన్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జే. జీవన్ కుమార్ అన్నారు. శనివారం న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మోటార్ వాహన ప్రమాద కేసులు, వైవాహిక కేసులు, చెక్ బౌన్స్ కేసులు సహా పలు రకాల కేసులు లోక్ అదాలత్ లో పరిష్కారమవుతాయన్నారు. న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు తమ వంతు సహకారం అందించి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ. రాములు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్, న్యాయవాదులు సంగెం రవీందర్, మొహినుద్దీన్, వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్స్, మేనేజర్లు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**చిట్యాల, ఆగస్టు 22( జనం సాక్షి):**మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయాన్ని శనివారం గౌరవ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు. అనంతరం ఫీల్డ్ స్టాఫ్తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి సాదా బైనామా ఆర్జీలు త్వరితగతంగా పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సూపర్నెంట్ హరిహర, ఎమ్మార్వో వసంతరావు, ఫీల్డ్ స్టాప్ పాల్గొన్నారు.

# నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని సన్మానం

## సర్పంచ్ లీలారాణి సాంబయ్య



**మహదేవపూర్: ఆగస్టు 22 (జనంసాక్షి)** :మండలకాంగ్రెస్ పార్టీ మహదేవపూర్ అధ్యక్షులునిగా నియమితులైన కట్కం అశోక్‌ను ఎడపల్లి గ్రామ సర్పంచ్ మోతే నీలారాణి సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తూ, మహిళా సాధికారతకు కృషి చేస్తుందని గ్రామీణ ప్రాంత మహిళల సమస్యల పరిష్కారానికి, మహిళల అభివృద్ధి స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రోత్సాహం అందించాలని అన్నారు. అదేవిధంగా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీనుబాబు నేతృత్వంలో కట్కకంఅశోక్ నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని మోతే నీలారాణి సాంబయ్య ఆకాంక్షించారు.

# దేవరుప్పులలో యూత్ కాంగ్రెస్ జోష్

### యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించేందుకు కార్యాచరణ

### ముఖ్య అతిథులుగా ఆల్వాల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు క్రాంతి



**దేవరుప్పుల, ఆగస్టు 22 (జనం సాక్షి):** దేవరుప్పుల మండల యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆల్వాల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు క్రాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆల్వాల కార్తీక్, ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, యువతను కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా ఆకర్షించడం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. రాబోయే రోజుల్లో యువత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్, ఉపాధ్యక్షులు రాజేష్ యాదవ్, ఉప్పల ప్రకాష్, మండల యువజన అధ్యక్షుడు బీసు హరికృష్ణ, యాకేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, టౌన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అశోక్ యాదవ్, అఖిల్తో పాటు యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల నియంత్రణకు గ్రామసభలో వినతి



**కాళేశ్వరంఆగస్టు 22 , ( జనం సాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో బెల్ట్ షాపులు నడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం జరిగిన గ్రామసభలో స్థానికులు వినతి పత్రం అందజేశారు.బెల్ట్ షాపుల వల్ల గ్రామంలో మద్యం విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తోందని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో యువతపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు కుటుంబాల్లో సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.గ్రామసభలో ఇచ్చిన వినతిపత్రంపై సర్పంచ్ , స్థానిక ఎస్ ఐ ,అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి లేతకరి రాజశేఖర్ మరియు లేతకారి రమేష్ లు కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ఉన్న వీధిలో రోజు బర్ల పేడతో దుర్వాసన వస్తుందని దానితో వార్డు సభ్యులు అనారోగ్యాలకు గురవుతున్నారని సర్పంచ్ వెన్నెపు రెడ్డి మోహన్ రెడ్డి కి నాలుగో వార్డ్ మెంబర్ షేక్ రహీమ బేగం-తాజోద్దిన్ తో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.వెంటనే స్పందించిన సర్పంచ్ , కార్యదర్శి , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్ లతో కలిసి నాలుగో వార్డును పరిశీలించి తక్షణమే సమస్య పరిష్కారం కొరకై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే గ్రామ సభలో వెలువెత్తిన పలు సమస్యలు కూడా తెలుసుకొని త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు.

# ధర్మసాగర్ తాసిల్దార్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

### ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ధర్మసాగర్ ఆగస్టు 22 (జనం సాక్షి)** ధర్మసాగర్ మండలం ప్రతినిధి ప్రమోద్ పాల్ పొలుమారిధర్మసాగర్ సుస్మిత ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ధర్మసాగర్ తాసిల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరైనారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ గ్రామ ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు మీ కుటుంబాలకు ఒక వజ్రాయుధమని ఈ స్మార్ట్ కార్డుకు అంత విలువ ఉంది ఎట్టి పరిస్థితుల్లో దీనిని కుటుంబ సభ్యులు పోగొట్టుకోరాదు ఈ కార్డులో మీ కుటుంబ సభ్యుల సమాచారం అంతా ఉంటుంది ప్రతి కుటుంబ సభ్యులు ఈ కార్డును పదిలపరుచుకోవాలి కుటుంబానికి ఉపయోగించుకోవాలి మన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు తోడుగా ఉంటుంది ప్రజలందరి మేలు కోరుతుంది కాబట్టి ప్రజలకు ఏమేమి అవసరం ఉన్నవో గ్రహించి ఉచిత సన్న బియ్యం ఉచిత కరెంటు వంటగ్యాసు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇందిరమ్మ ఇండ్లు రైతులకు రైతుబంధు బ్యాంకుల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణము బ్యాంకుల ద్వారా రైతులకు లోన్లు ఇలా పేద ప్రజలకు నిత్యం అందిస్తూ ఉంది ఈ అభివృద్ధిని తట్టుకోలేని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అధికారం కోల్పోయి నిందలు వేస్తూ ప్రభుత్వమును ఇబ్బంది పెట్టడం సరికాదు ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కనులు తెరిచి స్టేషన్ ఘనపూర్ వైపు చూడండి తెలంగాణ రాష్ట్రం వైపు చూడండి అని హెచ్చరిస్తున్నా నన్నారు కడియం శ్రీహరి స్టేషన్గన్పూర్ను అభివృద్ధి పదం వైపు తీసుకొని పోతుంటే మీ కండ్లకు అభివృద్ధి కనబడుట లేదా అనే బిఆర్ఎస్ పార్టీపై ఘాటుగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యఉపాధ్యక్షు గుర్రపు ప్రసాద్ ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు రమేష్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఉపసర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు ప్రస్తుత వార్డు మెంబర్లు మాజీ వార్డు మెంబర్లు వివిధ గ్రామాల రేషన్ డీలర్లు ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను సర్పంచులతో కలిసి పరామర్శ

### జిల్లా కాంగ్రెస్ ఇన్నిట్యూట్ నెంబర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ దొంతుల శ్రీనివాస్



**టేకుమట్ల ఆగస్టు 22 జనంసాక్షి :** టేకుమట్ల మండలంలోని కుందనపల్లి రామకృష్ణాపూర్ వి గ్రామాలకు చెందిన పలువురు మృతుల కుటుంబాలను సర్పంచులు పొన్నం సాంబయ్య నాంపల్లి వీరేశం ఆధ్వర్యంలో కలిసి పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు లద్దునూరి పోచమ్మ (టేకుమట్ల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు లద్దునూరి ఐలయ్య మేన అత్త మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. , వారి కుటుంబానికి ఒక రైస్ బ్యాగ్ ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచులు సర్పంచ్ల ఫోరమ్ కుర్రే మల్లయ్య, అంబాల కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కిరణ్, డా. బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ ఆరకొండ రాజన్న, ఉప సర్పంచ్ క్రాంతి, కాంగ్రెస్ మండల నాయకులు పారణంది రాములు, రాజ్‌కుమార్, రాకేష్, సురేష్, మహేందర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ రైస్ మిల్లర్లపై కేసులు నమోదు



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 22(జనం సాక్షి):**మహబూబాబాద్ జిల్లాలో సీఎంఆర్ బియ్యం డెలివరీలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లపై ప్రభుత్వం మరియు పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు పడుతున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం ఐదు రైస్ మిల్లులపై కేసులు నమోదు కాగా, తెలంగాణ ప్రభుత్వం -- పౌర సరఫరాల శాఖ ప్రత్యేకంగా చేపట్టిన మిషన్ కె-100 కార్యక్రమంలో భాగంగా మరో మూడు డిఫాల్ట్ రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి, డిఫాల్ట్ అయిన మొత్తాన్ని మిల్లర్ల వద్ద నుండి రికవరీ చేయడం జరిగింది.మిషన్ కె-100 కార్యక్రమంలో భాగంగా శ్రీ తిరుమల బిన్నీ రైస్ మిల్లు , కేసముద్రం మరియు శ్రీ బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్, కేసముద్రం తదితర డిఫాల్ట్ రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను రికవరీ చేయడం జరిగింది.ధనలక్ష్మి ఇండస్ట్రీస్‌పై కేసు నమోదు.మహబూబాబాద్ జిల్లాలోని వెంగంపేటకు చెందిన ధనలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీలో డిఫాల్ట్ అయినట్లు అధికారులు తెలిపారు.ప్రభుత్వానికి చెల్లించాల్సిన సిఎంఆర్ బకాయిలను సకాలంలో చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచినట్లు గుర్తించబడింది. సంబంధిత రైస్ మిల్లర్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు బకాయిలను చెల్లించకపోవడంతో ధనలక్ష్మి ఇండస్ట్రీస్‌పై సంబంధిత చట్ట ప్రకారం కేసు నమోదు చేయబడింది.ప్రభుత్వ ధాన్యం, సిఎంఆర్ బియ్యం డెలివరీ మరియు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో ఎటువంటి డిఫాల్ట్‌లు లేదా అవకతవకలను ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు.నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించని రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలతో పాటు, ప్రభుత్వ బకాయిల రికవరీ కోసం కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# అనారోగ్య బాధితురాలికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**శాయంపేట ,ఆగస్టు 22 (జనం సాక్షి):** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాయంపేట మండల కేంద్రానికి చెందిన దానం మేఘన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఎల్.ఓ.సి ద్వారా రూ.3లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని వ్యాధుల చికిత్స కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్.ఓ.సి ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తనకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి దానం మేఘన కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు అభ్యుదయ సోషల్ సర్వీస్ సొసైటీని వినియోగించుకోవాలి

## ఎల్ వందన్ కుమార్



**ధర్మసాగర్ ఆగస్టు 20 (జనం సాక్షి):** లక్ష్య సాధనకు అభ్యుదయ సోషల్ సర్వీస్ సొసైటీని వినియోగించుకోవాలి ఎల్ వందన్ కుమార్నవతెలంగాణ-ధర్మసాగర్నేటి యువత లక్ష్యసాధన కోసం అభ్యుదయ సోషల్ సర్వీస్ సొసైటీ ద్వారా ఇచ్చే సలహాలను స్వీకరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎల్ వందన్ కుమార్ అదనపు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (రిటైర్డ్) గారు ముఖ్య అతిథిగా బుధవారం మండల కేంద్రంలోని దేవునూరు రోడ్డు దగ్గర కార్యాలయ ప్రారంభోత్సవ సభకు హాజరై ఉద్బోధించారు ఈ కార్యక్రమం అధ్యక్షులు కొట్టే ఎల్లయ్య సర్ అసిస్టెంట్ టి ఎస్ ఆర్ టి సి గారి ఆధ్వర్యంలో జరిగింది చదువుకునే విద్యార్థులు మరియు పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యము తో ఈ సొసైటీ ఏర్పాటు చేయబడిందని అన్నారు సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు గారు సొసైటీ ప్రధాన లక్ష్యాలను తెలియజేస్తూ మొదటగా సొసైటీ పేరిట బ్యాంకు ఖాతా తెరవడం ఆరోగ్యం విద్య మరియు సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయడం స్వయం ఉపాధి చేతి వృత్తులు మరియు జీవనోపాధి నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం పేదరిక నిర్మూలన మరియు సామాజిక న్యాయం కోసం పని చేయడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు వృద్ధులకు మహిళలకు మరియు దివ్యాంగులకు సహాయం చేయడం ప్రజా సంక్షేమం మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం దీని యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు దేశభక్తి మరియు జాతీయ సమైక్యతను పెంపొందించడం జరుగుతుందన్నారు అనంతరం విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈసొసైటీ కుల మత భేదాలు లేకుండా పని చేస్తుందని సభ్యులు నెలవారీ చందాలాగా వేసుకొని తద్వారా సొసైటీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయం అని తెలిపారు దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది కాబట్టి నేడు జరుగుతున్న సోషల్ మీడియా సెల్ ఫోన్ నెట్వర్క్ సమాజంలో మంచికి బదులు చెడు ను ఎక్కువగా ఆశిస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఒకప్పుడు మేము చదువుకునే రోజుల్లో ఉన్న నియమ నిబంధనలు నేడు లేవని అందుకు అనుగుణంగా ప్రతి పౌరుడు కష్టసుఖాలను అనుభవిస్తూ జీవిత సారాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాచర్ల జ్యోతి ఏలియా గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సొసైటీ ప్రధాన సలహాదారులు కొట్టే రవీందర్ ఉపాధ్యక్షులు గంగారపు భాస్కరరావు (రిటైర్డ్ టీచర్) ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు జిల్లా గణాంక అధికారి సంయుక్త కార్యదర్శి పొలిమారి అనిల్ కుమార్ టీచర్ ప్రచార కార్యదర్శి ఎన్ విద్యాసాగర్ డి ఆర్ డి ఏ సిద్దిపేట కోశాధికారి పొలిమారి సుఖేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో లడ్డు ప్రసాదం షురూ



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 22 (జనం సాక్షి) :**వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని బట్టల బజార్ బాలా నగర శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నుండి తిరిగి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు ఇచ్చే విధంగా షురూ చేశారు. కొన్ని కారణాల వల్ల గత కొన్ని రోజులు లడ్డు ప్రసాదాన్ని నిలిపివేసిన సంబంధిత అధికారులు తిరిగి భక్తుల కోరిక మేరకు లడ్డు ప్రసాదాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి ఈవో తో మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రీతికరమైనటువంటి లడ్డు ప్రసాదాన్ని నిరంతరం కొనసాగించాలని, అది శ్రీ శ్రీనివాస పద్మావతి సేవా ట్రస్టు ద్వారా కొనసాగించాలని కోరారు. ఇదే విషయమై గుడికి వచ్చిన టువంటి భక్తులు కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని తమ భక్తులకు నిరంతరం అందించాలని అన్నారు. ప్రతి శనివారం స్వామి వారి దర్శనం అనం తరం లడ్డు ఇవ్వడం మాకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు ఎస్పీ అభినందన



**మహబూబాబాద్, ఆగస్టు 22(జనం సాక్షి):**నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో శ్రీ చైతన్య పాఠశాల, మహబూబాబాద్ బ్రాంచ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తృతీయ స్థానం సాధించారు.ఈ ఘనత సాధించిన విద్యార్థులు వర్షిణి, లక్ష్మీ, వశిష్ట, దీక్షిత్, శ్రీ వర్ష, లోహిత్, అన్విక, తన్మయి, సాన్విత్, మోక్షిత్, సహస్ర లను జిల్లా ఎస్పీ శబరీష్ ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ - చదువు వల్లనే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరవచ్చని, విద్య ద్వారా క్రమశిక్షణ, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత అలవడతాయని పేర్కొన్నారు. నాసా వంటి అంతర్జాతీయ వేదికపై ప్రాజెక్టులు చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.జాతీయస్థాయిలో విజేతలైన విద్యార్థులను తెలంగాణ విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య, డి.జి.ఎం చేతన్ మాధుర్ , స్టేట్ కో-ఆర్డినేటర్ జయరాజు, జోనల్ కో-ఆర్డినేటర్ కృష్ణారావు లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్, డీన్ విద్యాసాగర్, సి-బ్యాచ్ ఇంచార్జి మల్లేశం, నాసా ఇంచార్జి కాశీవిశ్వనాథ్, పి.ఈ.టి యాకయ్య, ఏ.ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారి ఆదేశాలను కచ్చితంగా పాటించాలి



**శాయంపేట, ఆగస్టు 22 (జనం సాక్షి):**మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అదరపు అధికారి ఎంపీడీవో పని చంద్ర అధ్యక్షతన బూతు స్థాయి అధికారులు బిఎల్ఓ సూపర్వైజర్లతో శనివారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఆన్ లైన్ ఏన్యుమరేషన్ సమయంలో గుర్తించిన లోపాలు, మ్యాపింగ్ చేయని ఓటర్లకు నోటీసులను పంపే విధానంపై బి ఎల్ వో లకు సమగ్ర దిశ నిర్దేశం చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీచేసిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. బి ఎల్ వో లు ఇంటింటికి వచ్చి ఇచ్చే నోటీసులను ఓటర్లు స్వీకరించి ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు సవరణలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించి అధికారులకు సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిమన్ నాయక్, అసిస్టెంట్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ జిపిఓ నరేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్పందించిన అధికారులు

## పంకెన గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ షురూ



**పలిమెల ఆగస్టు 22 జనం సాక్షి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం పరిధిలోని పంకెన గ్రామంలో రేషన్ బియ్యం అందక నిరుపేదలు పడుతున్న అవస్థలపై ఇటీవల పత్రికల్లో కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ వార్తపై పౌరసరఫరాల శాఖ అధికా రులు తక్షణమే స్పందిం చారు.గ్రామంలో నిలిచిపోయిన ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను అధికారులు పునఃప్రారంభించారు. రేషన్ షాపును తెరిచి లబ్ధిదారులకు బియ్యాన్ని అందజేస్తున్నారు. సకాలంలో స్పందించి తమకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకున్న అధికారులకు, సమస్యను వెలుగులోకి తెచ్చిన మీడియాకు పంకెన గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డీఆర్‌డీపి ద్వారా వచ్చిన బాంబూ మొక్కల పంపిణీ



**కాళేశ్వరం , ఆగస్టు 22 , ( జనం సాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో సర్ఫ్ డీఆర్‌డీఏ ద్వారా వచ్చిన బాంబూ మొక్కలను సర్పంచ్ సరిత రైతులకు అందజేశారు. రైతులు పన్నాల కేతక్క, స్వరూప, రాజక్కలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ వర్షాలు కురవకపోవడంతో ప్రభుత్వం సబ్సిడీ కింద అందజేస్తున్న మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే వీబిజి రామ్ పథకం ద్వారా రైతులకు 15 గుంటల భూమికి దాదాపు రూ.15 వేల వరకు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ శశికాంత్, వార్డు మెంబర్ సంతోష్, వీఓఏ మొండయ్య, నాయకులు సురేందర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెపా డోర్నకల్ మండల అధ్యక్షులుగా

### మారబోయిన నవీన్ కుమార్ ముదిరాజ్ నియామకం

### మండలంలో ముదిరాజ్ ల ఐక్యత కోసం కృషి చేస్తా



**డోర్నకల్: ఆగస్టు 22 (జనం సాక్షి)**మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ మండల మెపా అధ్యక్షులు గా డోర్నకల్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మారబోయిన నవీన్ కుమార్ ముదిరాజ్ ను, నియమించినట్లు మెపా( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నవీన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలో ముదిరాజ్ ల సమస్యల సాధన కోసం, జాతి ఐక్యత కోసం కృషి చేస్తానన్నారు. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆలోచన విధానం నచ్చి మెపా లోకి రావడం జరిగిందనీ, అందుకే ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నాము అని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన కురవి మండల అధ్యక్షులు పొన్నెబోయిన వెంకన్న ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు దుండి అశోక్,ప్రధాన కార్యదర్శి యాకయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చర్లపల్లి లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

### పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు



**నడి కూడ ఆగస్టు 22 (జనం సాక్షి)** :నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ఆహ్వానం మేరకు నిర్వహించిన శ్రీ భూలక్ష్మి సమేత భువనేశ్వరి స్వామి బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి స్వామివారిని దర్శించుకుని, బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, గోగుల రాజిరెడ్డి, ప్రవీణ్, మోతే మధుసూదన్ రెడ్డి, బండి యాదగిరి, బండి కుమార్ స్వామి, మామిడాల బుచ్చిరెడ్డి, మడుగుల సాంబ రెడ్డి, అమ్మ ఐలయ్య, దూదిపాల సుదర్శన్ రెడ్డి, దుడా అనిల్, చల్ల వెంకట్రెడ్డి, నడికొండ రాజారెడ్డి, సల్పాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బాంబు కలకలం

### కూలి పనికి వెళ్లగా చేనులోనే పేలిన బాంబు మహిళ కూలీకి తీవ్ర గాయాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/రేగొండ, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం గూడెపల్లి గ్రామంలో శనివారం బాంబు పేలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. చేనులో కూలి పనికి వెళ్లిన మహిళా కూలీ కొడవలితో కదిలించడంతో బాంబు పేలి తీవ్రంగా గాయపడింది.రైతు పొలంలోనే పేలిన బాంబు..గూడెపల్లి గ్రామానికి చెందిన మోరె రాజు తన 20 గుంటల భూమిలో మిరప తోట పెట్టేందుకు భూమిని దున్నించి, నలుసు ఏరేందుకు ఇద్దరు మహిళా కూలీలను పిలిచాడు. చేనులో నలుసు ఏరే పనులు చేస్తున్న క్రమంలో గుండె స్వర్ణలత (34) అనే మహిళా కూలీకి భూమిలో గట్టిగా ఏదో తగిలింది. దానిని కొడవలితో కదిలించడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో బాంబు పేలింది. ఈ ప్రమాదంలో స్వర్ణలతకు ముఖం, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను పరకాలలోని వినూత్న జనరల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతోంది.నక్సలైట్లు నాటిన బాంబా..? లేక భూ వివాదమా..చేనులో బాంబు పేలడంతో స్థానికంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో నక్సలైట్ల సంచారం ఉండేది. అప్పట్లో వారు నాటి మర్చిపోయిన బాంబు ఇదేనా అనే అనుమానం ఒకవైపు వ్యక్తమవుతోంది.



మరోవైపు భూమి యజమాని మోరె రాజు కుటుంబాన్ని హతమార్చేందుకు ఎవరైనా కక్షతో పొలంలో బాంబు పెట్టారా అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది. భూ వివాదాల నేపథ్యంలోనే ఈ ఘటన జరిగిందా అని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు గూడెపల్లి చేనుకు చేరుకుని పరిశీలించారు. బాంబు ఏ రకానికి చెందినది, ఎంతకాలం క్రితం అక్కడ పెట్టారనే కోణంలో ఆరా తీస్తున్నారు. అక్కడ మరేమైనా పేలుడు పదార్థాలు ఉన్నాయా అని తనిఖీ చేస్తూ, కూపి లాగుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాంపూర్ మర్డర్ కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

**ధర్మసాగర్ ఆగస్టు 21 (జనం సాక్షి)** మండల అధికార ప్రతినిధి ప్రమోద్ పాల్ పొలుమారి ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పోలు వెంకటేశ్వర్లు వెంకన్న హత్య కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఆయుధం మొబైల్ ఫోన్ ద్విచక్ర వాహనం తదితరాలను స్వాధీనం చేసుకున్నారుఅరెస్ట్ అయిన నిందితులు ఎ1 అంబటి పరమేష్ తండ్రి స్వర్గీయ కొమురయ్య వయస్సు 56 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం నివాసం చిల్పూర్ గ్రామం మరియు మండలం జనగామ జిల్లాఎ2 దామెర సంపత్ తండ్రి మల్లయ్య వయస్సు 41 సంవత్సరాలు వృత్తి మేస్త్రీ నివాసం చిల్పూర్ పల్లె చిల్పూర్ మండలం జనగామ జిల్లాఎ3 చిలుముల వెంకటస్వామి తండ్రి స్వర్గీయ చంద్రయ్య వయస్సు 53 సంవత్సరాలు వృత్తి పెయింటింగ్ పనులు నివాసం రాంపూర్ గ్రామం కాజీపేట మండలం హనుమకొండ జిల్లాకేసు వివరాలుమృతుడు పోలు వెంకటేశ్వర్లు వెంకన్న కుమార్తె రమ్యను అంబటి పరమేష్ కుమారుడు వినయ్ 2022 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు కొంతకాలం తర్వాత భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడి ఇద్దరూ విడిపోయారు ఈ విషయమై ఇరువర్గాల మధ్య పలుమార్లు పంచాయతీలు జరిగాయిఈ క్రమంలో 2023 సంవత్సరంలో జరిగిన ఒక పంచాయతీ సమయంలో మృతుడు వెంకటేశ్వర్లు వెంకన్న తనను దూషించాడనే కారణంతో అంబటి పరమేష్ అతనిపై కోపం పెంచుకున్నాడు అప్పటి నుండి వెంకటేశ్వర్లును ఎలాగైనా హత్య చేయాలని అంబటి పరమేష్ నిర్ణయించుకున్నాడుఈ నేపథ్యంలో 17-08-2026న అంబటి పరమేష్ తనకు పరిచయమైన సంపత్ దామెర సంపత్‌ను తన ఇంటికి పిలిపించి వెంకటేశ్వర్లు వెంకన్నను మద్యం తాగించేందుకు బయటకు తీసుకురావాలని అనంతరం అతడిని హత్య చేస్తానని చెప్పి సహాయం కోరాడుఅదే రోజు పరమేష్ చిలుముల వెంకటస్వామితో కూడా ఫోన్‌లో మాట్లాడి హత్యకు సహకరించాలని కోరాడు హత్య అనంతరం న్యాయపరమైన విషయాలను తాను



చూసుకుంటానని వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైందిపరమేష్ సూచన మేరకు సంపత్ మృతుడు వెంకటేశ్వర్లు వెంకన్నను బయటకు తీసుకువచ్చి మద్యం తాగించాడు అనంతరం పరమేష్ కూడా వారితో కలిసి మద్యం సేవించాడు తరువాత పరమేష్ మృతుడిని తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని రాంపూర్ గ్రామ శివారులోని మాడెలయ గుడి సమీపంలోని ఓపెన్ ప్రదేశానికి తీసుకెళ్లాడుఅక్కడ మద్యం మత్తులో ఉన్న వెంకటేశ్వర్లు వెంకన్నపై పరమేష్ కారం పొడి చల్లి కత్తితో గొంతు కోసి హత్య చేసినట్లు నిందితుడి ఒప్పుకోలు మరియు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాల ద్వారా తెలిసిందిహత్య అనంతరం పరమేష్ వెంకటస్వామి కు ఫోన్ చేసి విషయం తెలియజేయగా వెంకటస్వామి సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని చూసినట్లు దర్యాప్తులో వెల్లడైంది అనంతరం పరమేష్ హత్యకు ఉపయోగించిన కత్తిని మాడెలయ గుడి సమీపంలోని సిమెంట్ పైపులలో దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారునిందితులను అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు కొనసాగుతోంది కేసులో మరిన్ని ఆధారాలు సేకరించి చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటున్నారుగతంలో ఎ1 అంబటి పరమేష్ మీద కేసులు మరియు సస్పెక్ట్ షీట్ ఉన్నది ఎ2 దామర సంపత్ పైన పలు కేసులు ఉన్నవి ఎ3 చిలుముల వెంకటస్వామి మీద రెండు కేసులు ఉన్నవి

# ధర్మసాగర్ రిజర్వాయర్ నక్కల తూము ద్వారా సాగునీరు విడుదల

### స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధర్మసాగర్ ఆగస్టు 19 (జనం సాక్షి )**ధర్మసాగర్ మండల ప్రతినిధి ప్రమోద్ పాల్ పొలుమారిధర్మసాగర్ రైతులందరికీ సాగునీటి కష్టాలు తీర్చాలని దృఢ సంకల్పంతో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ రిజర్వాయర్ లోని నక్కల తూము గేట్ల నుండి సాగునీరు విడుదల చేశారు ధర్మసాగర్ రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ రైతులకు ఎంతో ఆనందంగా ఉంది అనుకుంటున్నాను ఎదురుచూస్తున్న రైతులకు ఊరట లభించింది రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న కాలువల పరిధిలో వానాకాలం పంటలకు నీటిని సద్వినియోగం చేసుకోవాలని కడియం శ్రీహరి సూచించారు యాసంగి నాటికి కాలువల అభివృద్ధికి అవసరమైన అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు నక్కల తూము గేట్లు ఎత్తడంతో పంటలకు సాగునీటి భరోసా లభించిందని రైతులు హర్షం వ్యక్తం రైతులందరూ ఒకచోట గుమిగుడి మీరు ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఈ కాల్వల్ ద్వారా ప్రతి పొలంకు నీరు అందేలా పనులు చేసి అందరూ సస్యశ్యామలంగా పంటలు పండించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రపు ప్రసాద్ వివిధ



గ్రామాలకు సంబంధించిన సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ధర్మసాగర్ వార్డు మెంబర్లు తహసీల్దార్ బావుసింగ్ ఎంపీడీవో అనిల్‌కుమార్ ఇరిగేషన్ అధికారులు రైతులు పాల్గొన్నారు

# కబ్జాల వెనుక కహానీ ఏంటి

### చెరువు శిఖం ఆక్రమించినా చలనం లేని అధికారులు

## కబ్జా చేసి రికార్డులు చక్కదిద్దుకున్న వైనం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చెరువు కబ్జా వెనుక పెద్ద కహానీనే ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇది ఇప్పటి కబ్జా కాదు, గత పాలనలోనే పక్కా స్కెచ్ తో జరిగిన భారీ భూ కుంభకోణమని ఆరోపిస్తున్నారు. చెరువు శిఖం స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా ప్రస్తుత అధికారులు మాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది.గత పాలనలోనే కబ్జా.. చక్కదిద్దుకున్న రికార్డులు.ఈ కబ్జా వ్యవహారం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మొదలైందని తెలుస్తోంది. అప్పట్లో అధికార అండదండలతో ఓ మాఫియా రంగంలోకి దిగింది. పట్టణ శివారులోని ఈ చెరువులో భారీగా మట్టి పోసి, చెరువును రెండుగా చీల్చుతూ కృత్రిమ కట్టను నిర్మించారు. కొత్త కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో ఉన్న ప్రాంతమే ఇది. అక్కడితో ఆగకుండా ఆక్రమించిన శిఖం భూమిని ప్లాట్లుగా మార్చి, అధికారుల అండదండలతో అక్రమంగా రిజిస్ట్రేషన్లు కూడా చేయించుకుని రికార్డులను చక్కదిద్దుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో ఎవరూ అడ్డుకోలేదు, ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు అనవాళ్లు స్పష్టంగా.. అయినా పట్టని అధికారులు..ప్రస్తుతం కొత్తగా కబ్జా జరగడం లేదు. కానీ గతంలో చేసిన ఆక్రమణల ఆనవాళ్లు మాత్రం నేటికీ కళ్లెదుటే స్పష్టంగా కనిపిస్తున్నాయి. జనంసాక్షి కెమెరాకు చిక్కిన దృశ్యాల్లో చెరువు మధ్యలో వేసిన మట్టికట్ట, నీటిలోనే నిర్మించిన



అసంపూర్తి భవనం, దాని చుట్టూ ప్రహరీ గోడలు దర్శనమిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే ఆ ప్రాంతం జలమయం కావడం శిఖం అనడానికి నిదర్శనం. ఇంత స్పష్టంగా కనిపిస్తున్నా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు మాత్రం ఇది తమ పరిధి కాదంటూ తప్పించుకుంటున్నారు.చర్యలు ఎప్పుడు..గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయో విచారించి, ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి చెరువును కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుత అధికారులపై ఉంది. కలెక్టర్ వెంటనే స్పందించి డ్రోన్ సర్వేతో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను గుర్తించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రాబోయే భారీ వర్షాలకు భూపాలపల్లిలోని ఈ ప్రాంతం ముంపు బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం



**నర్సింహులపేట ఆగష్టు 22(జనం సాక్షి )** నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి తొర్రూర్ మాజీ మార్కెట్ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా టేకుల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. నర్సింహులపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం చేయడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల వెంకన్న ఆర్పపల్లి శ్యామ్ , కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సైకి సన్మానం



**నర్సింహులపేట ఆగష్టు 22(జనం సాక్షి )**నర్సింహులపేట: పోలీసుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నర్సింహులపేట ఎస్సై భూక్య వెంకన్నను తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం (కేజీకేఎస్) నర్సింహులపేట మండల కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై భూక్య వెంకన్నకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశారు. ఈ పదవి ఆయన సేవా నిబద్ధతకు, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు లభించిన గుర్తింపుగా నాయకులు అభివర్ణించారు.పోలీసు సిబ్బంది సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ఆయన మరింత సమర్థవంతంగా పనిచేయాలని కేజీకేఎస్ నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ నర్సింహులపేట మండల అధ్యక్షుడు దోనికెనా పటేల్ రామన్న గౌడ్, మండల కార్యదర్శి చిర్ర సతీష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు గుండగాని వెంకన్న గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు చామకూరి యాకన్న గౌడ్, దోతికెన సోమన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ఏఈఆర్ఓలు పోలింగ్ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించాలి

### నవీన్ కుమార్, కార్యదర్శి, భారత ఎన్నికల సంఘం.

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 22(జనంసాక్షి).**ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సహాయ ఎన్నికల నమోదు అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్, శనివారం ములుగు జిల్లాలో పర్యటించారు.జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను నవీన్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిస్థితి, ఓటర్లకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, బీఎల్ఓల పనితీరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో చేపడుతున్న క్షేత్రస్థాయి కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.చల్వాయి గ్రామ ప్రజలతో కూడా ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. ఓటర్లకు అందుతున్న సేవలు, పోలింగ్ కేంద్రాల పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని సూచించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ



మందిరంలో నవీన్ కుమార్, కార్యదర్శి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ--2026 పురోగతిపై ఏఈఆర్ఓలు, సంబంధిత ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్‌గా నమోదైన వారి వివరాలను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు, సహకారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత ఏఈఆర్ఓలు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, 10 మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీం, డిటి నితీష్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా కె.పూజ బాధ్యతల స్వీకరణ



**వరంగల్ బ్యూరో, ఆగష్టు 22 (జనం సాక్షి)**పదోన్నతి ప్రాతిపదికన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వరంగల్ గా పనిచేస్తున్న కె.పూజ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి పూజ కు న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి ఎ.ప్రదీప్, సూపరింటెండెంట్ మోహన్ రావు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ, "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందేలా చర్యలు తీసుకోవడం, న్యాయ సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, లోక్‌అదాలత్‌లు మరియు న్యాయ అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం తన ప్రాధాన్యతలుగా పేర్కొన్నారు.అలాగే, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నిర్వహిస్తున్న వివిధ న్యాయ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులు, సిబ్బంది, ప్యానెల్ న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# వాట్సాప్ చాట్ బాట్ కు ఏఐ అనుసంధానం

## వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా 24/7 సేవలు

## ఫిర్యాదులపై వేగవంతమైన స్పందన

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 22(జనంసాక్షి).**విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన,వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎన్పీడీసీఎల్) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది. వినియోగదారులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ సమస్యలను ఇంటి నుంచే తెలియజేసి అవసరమైన సేవలను పొందేలా సంస్థ అనేక డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి బిక్షపతి తెలిపారు.ఇందులో భాగంగా 24 గంటలు, 7 రోజులు అందుబాటులో ఉండే వాట్సాప్ చాట్‌బాట్ సేవలను వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సేవల వివరాలు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్ తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు.వాట్సాప్ చాట్‌బాట్ నంబర్: 87124 81489 వినియోగదారులు పై నంబర్‌ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో హ్రు అని మెసేజ్ పంపడం ద్వారా అందుబాటు లో ఉన్న వివిధ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్, సోలార్ కు సంబంధించిన సమాచారం తదితర సేవలను సులభంగా పొందవచ్చన్నారు.విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంస్థ టోల్‌ఫ్రీ నంబర్ 1912, ఏఐ వాట్సాప్ చాట్‌బాట్, మొబైల్ యాప్, వెబ్ సైట్ తదితర ఆధునిక సేవా మార్గాలను మరింత బలోపేతం చేసిందని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను నమోదు చేసి, వాటిని సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు, పరిష్కార ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించే విధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.